12 రోజుల్లో రూ.12 వేల కోట్లు మాఫీ

- రెండో విడత రైతు రుణమాఫీ విడుదల
- రూ.1.5 లక్షల్లోపు రుణాలున్న 6.40 లక్షల రైతులకు లబ్ధి
- రాజకీయ ప్రయోజనాలు కాదు.. రైతు ప్రయోజనాలే ముఖ్యం
- సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశానికి ఆగస్ట్ నెలలోనే స్వాతంత్ర్యం వచ్చిందనీ, ఈ ఏడాది ఆగస్టులోనే తెలంగాణలోని రైతులందరూ రుణ విముక్తుల య్యారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ జులై, ఆగస్ట్ నెలలు దేశ చరిత్రలోనే లిఖించదగ్గ నెలలని అభివర్ణించారు. కేవలం 12 రోజుల్లో రూ.12 వేల కోట్ల రుణం మాఫీ చేసిన ఘనత తమదేనని అభిప్రాయపడ్డారు. రైతుల సంక్షేమ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎవరు శంకించలేరని, తమ ప్రభుత్వ ప్రణాళికలను ఎవరూ ప్రశ్నించలేరంటూ సవాల్ చేశారు. ఏక కాలంలో రూ.31 వేల కోట్లు కేటాయించి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే కొత్త రికార్డు అని గుర్తు చేశారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రమూ ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని తెలియజేశారు. సాధారణంగా ఎన్నికలు వచ్చినప్పుడే కొన్ని పార్టీల నేతలకు రైతులు గుర్తుకు వస్తారని సిఎం అన్నారు. కానీ ఇప్పుడేం ఎన్నికలు, ఓట్లు లేవన్నారు. తమకు రాజకీయ ప్రయోజనాలు కాదనీ, రైతుల ప్రయోజనాలే ముఖ్యమని సిఎం స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా మంగళవారం మధ్యాహ్నం అసెంబ్లీ ప్రాంగణం నుంచే రైతు రుణమాఫీ రెండవ విడుత నిధుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతోపాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలందరి సమక్షంలో పలువురు రైతులకు చెక్కులు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించారు. ఇదే వేదిక నుంచి రెండో విడతగా రాష్ట్రంలో రూ.1.5లక్షల్లోపు పంట రుణాలున్న రైతులందరి రుణాలను మాఫీ చేస్తున్నట్టు సిఎం ప్రకటించారు. మొత్తం 6.40 లక్షల మంది రైతుల రుణ ఖాతాల్లో రూ.6198 కోట్లు జమ చేస్తున్నామని చెప్పారు. రుణవిముక్తి పొందిన లక్షలాది రైతులు తమ ఇళ్లలో పండుగ చేసుకుంటుంటే తమ జన్మ ధన్యమైందని అన్నారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా జులై 18న తొలి విడతగా రూ. లక్ష లోపు రుణాలున్న రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 11 లక్షల మంది రైతులకు రూ.6098 కోట్లు మాఫీ చేసిందని, మరో 12 రోజుల వ్యవధిలోనే రెండో విడతగా మరో రూ.6198 కోట్లు విడుదల చేశామన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలతో పాటు సిపిఐ, బిజెపి ఎమ్మెల్యేలు సైతం పాల్గొన్నారు. పార్టీలకు అతీతంగా ఈ వేడుకలో పాలుపంచుకున్న నేతలందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. వ్యవసాయం దండుగ కాదు.. పండుగ చేసి చూపిస్తామని 2022 మే ఆరవ తేదీన కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్‌లోనే చెప్పిందని సిఎం గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎనిమిది నెలల్లోనే రైతు రుణమాఫీ అమలు చేశామని చెప్పారు.

బ్యాంకులకు కార్పొరేట్ సంస్థలు అప్పులు ఎగవేశాయి: సిఎం

దేశంలో కొన్ని కార్పొరేట్ సంస్థలు బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుని మోసం చేశాయని సిఎం అన్నారు. గడిచిన పదేండ్లలో బ్యాంకులకు దాదాపు రూ. 14 లక్షల కోట్లు ఎగవేశాయని తెలిపారు. పది మందికి అన్నం పెట్టే రైతులు మాత్రం పంట దిగుబడి రాక, గిట్టుబాటు ధర లేక అప్పులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఆత్మగౌరవం దెబ్బతిని కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డ విషాద ఘటనలు చోటు చేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రైతుల కుటుంబాల్లో ఆనందం నింపాలనే రూ.రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రూ.లక్ష రైతు రుణమాఫీ కూడా సరిగ్గా చేయలేక పోయిందని, మొదటి సారి అధికారంలో ఉన్నపుడు నాలుగు విడతల్లో మాఫీ చేస్తే, రైతులు తమ అప్పుకు మించి మిత్తీలు కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని గుర్తు చేశారు. రెండో సారి అదే హామీతో అధికారంలో వచ్చిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.19 వేల కోట్లు ఇస్తామని చెప్పి, రూ.12 వేల కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. దాదాపు రూ.ఏడు వేల కోట్లు రైతులకు రుణ మాఫీ చేయకుండా ఎగవేసిందని గుర్తు చేశారు. అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ ప్రభుత్వం ఎలా రుణమాఫీ చేస్తుందోనంటూ కొందరు తమను అవహేళన చేశారనీ, శాపనార్థాలు పెట్టారని అన్నారు. కానీ తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆగస్ట్ నెలలోగా రుణమాఫీకి ప్రణాళిక ప్రకారం నిధులను సమీకరించిందని చెప్పారు. ఇది తమ ప్రభుత్వం చిత్తశుద్ధి, నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

నెహ్రూ, శాస్త్రితోనే హరిత విప్లవం: సిఎం

జవహర్ లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రితోనే దేశంలోనే హరిత విప్లవం వచ్చిందని సిఎం చెప్పారు. జైజవాన్, జైకిసాన్ నినాదాలతో దేశ భద్రత, ఆహార భద్రతకు అనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చిందని గుర్తు చేశారు. రైతులకు మేలు చేసేందుకే భాక్రానంగల్, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టులు నిర్మించిందనీ, పేద రైతులకు తక్కువ వడ్డీలకు రుణాలు ఇచ్చేందుకు ఇందిరమ్మ బ్యాంకుల జాతీయికరణ చేసిందన్నారు. సోనియా గాంధీ నేతృత్వంలోని మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ఆహార భద్రత చట్టం తెచ్చిందని, రూ.72 వేల కోట్ల రుణాలు మాఫీ చేసి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. విత్తనాలు, ఎరువులు సబ్సిడీ, ఉచిత విద్యుత్తు, పంటల బీమా, మద్దతు ధరలను అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. గత ప్రభుత్వం అప్పుల పాల్జేసి తెలంగాణను తాకట్టు పెట్టిందని ముఖ్యమంత్రి అన్నారు. తాకట్టు నుంచి తెలంగాణను విడిపించి, రుణాల భారం తగ్గించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన రూ.ఏడు లక్షల కోట్ల అప్పులకు తమ ప్రభుత్వం ఈ ఎనిమిది నెలల్లో రూ.43 వేల కోట్లు కిస్తీలు చెల్లించిందని చెప్పారు.

IN THE COURT OF HON'BLE MACT-CUM-V ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT :: L.B. NAGAR
O.P.No. 45 of 2020

Between:
R.Ramakrishna ... Petitioner
AND
MS Swapna enterprises & others ... Respondents

NOTICE

To
(R3) M. Vinod Naik S/o. M.Shankar Age: Major, driver of bus no.TS 08 UB 5496 R/o. Supervisors colony, Hayathnagar, R.R.District.

Please take notice that the above named petitioner has filed the above OP case against you & others for grant of compensation U/s. 166 of MV Act due to injuries sustained to him in a road accident.

That the above case is posted on **28-08-2024** at about **10:30** A.M for your appearance, if you failed to attend before the Hon'ble Court in the above said date and time, the case will be decided in your absence as per Law.

//BY ORDER OF THE COURT//

B. SOMAIAH
B.MAHESH
Advocates
Office at: 4-9-530,
Raja Rajeswari Colony,
Hayathnagar, R.R.District.

తమ్మినేని సమావేశంలో మాట్లాడుతున్న

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణను విస్మరించారని, పూర్తిగా అన్యాయం జరిగిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. బడ్జెట్ విషయంలో ప్రజలు బిజెపిని వ్యతిరేకించాలని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు అన్యాయం చేసిందని చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక సాయిగణేష్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం సిపిఎం జిల్లా ప్లీనరీ జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని హాజరై మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. అయినా బిజెపి ఎంపిలు నోరు మెదపలేదని, రాష్ట్ర ప్రజలకు వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో అన్యాయం చేసిన బిజెపిని కాంగ్రెస్ ప్రభుత్వం నిలదీయడంతో పాటు నిధుల కోసం ఒత్తిడి పెంచాలని సూచించారు. ప్రజావ్యతిరేక విధానాల్లో బిజెపిపై చేసే పోరాటంలో కాంగ్రెస్ ముందుండాలన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిధులు కేటాయించకుండా ఉత్తుత్తి మాటలు చెబితే ఉపయోగం లేదని, ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన రేషన్‌కార్డులపై వెంటనే జిఒ విడుదల చేయాలని కోరారు.

అసెంబ్లీ ముట్టడికి సమగ్ర శిక్ష ఉద్యోగుల యత్నం

- పలువురి అరెస్ట్

హైదరాబాద్ బ్యూరో : సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, బేసిక్ పే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. జిల్లాల నుంచి వందలాది మంది ఉద్యోగులు, నాయకులు తరలివచ్చి అసెంబ్లీకి ముట్టడికి బయల్దేరగా.. వారిని ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకున్నారు. దాంతో వారికి, ఉద్యోగులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఆందోళన చేస్తున్న కొంత మందిని పోలీసులు అరెస్టు చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు. 2023 సెప్టెంబర్‌లో సమ్మె చేసిన సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెగ్యులర్ చేసి బేసిక్-పే ఇస్తామని అప్పటి టిపిసిసి అధ్యక్షులు, ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి తమకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి జి.ఝాన్సీ సౌజన్య మాట్లాడారు

బొగ్గు బ్లాకుల వేలం నిలిపేసి సింగరేణికి కేటాయించాలి

- అసెంబ్లీలో తీర్మానించి చేసి కేంద్రానికి పంపాలి
- సింగరేణి పరిరక్షణ యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సింగరేణిని రక్షించటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, బొగ్గు బ్లాకలను సింగరేణికి కేటాయించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక పంపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. బెల్లంపల్లిలో ప్రారంభమైన సింగరేణి పరిరక్షణ యాత్ర మంగళవారం శ్రీరాంపూర్‌కు చేరుకుంది. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, పైళ్ల ఆశయ్య, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావుతో కలిసి యాత్రను కొనసాగిస్తున్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్‌ఆర్‌పి 3, 3ఎ, వర్క్‌షాప్, శ్రీరాంపూర్ ఉపరితల గనిలో గేట్ మీటింగ్, నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించి కార్మికులను చైతన్యపరిచారు. కార్మికులతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిసిసి నుంచి శ్రీరాంపూర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. శ్రీరాంపూర్ బస్టాండ్ ఏరియాలోని సింగరేణి కార్మికుని విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. సింగరేణిలో కొత్త బొగ్గు బ్లాకులు సింగరేణికి కేటాయించకుంటే రానున్న మూడు సంవత్సరాల్లో బావులు మూతపడి మంచిర్యాల పట్టణం ఎడారిగా మారుతుందన్నారు. సింగరేణి ప్రాంత ప్రజల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుం దన్నారు. ప్రత్యక్షంగా సుమారు 40వేల మంది పర్మినెంట్, సుమారు 25వేల మంది కాంట్రాక్టు కార్మికులు, పరోక్షంగా లక్షలాదిమంది పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని చెప్పారు. గత ప్రభుత్వంలో రెండు బొగ్గు బ్లాక్‌లను వేలం వేశారని, వ్యతిరేకతతో సింగరేణి ప్రాంతాల్లో కార్మికులు బిఆర్‌ఎస్‌కుబుద్ధి చెప్పి కాంగ్రెస్‌ను గెలిపించుకున్నార ని అన్నారు. ఇప్పుడు శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం వేస్తుంటే కాంగ్రెస్ చూస్తూ ఉంటోందని, వారికి కూడా కార్మికులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. సింగరేణి విద్యుదుత్పత్తి చేసి యూనిట్ రూ.4కు ఇస్తుంటే, ప్రయివేట్ సంస్థలు రూ.18కు అమ్ముతున్నాయని తెలిపారు. సింగరేణి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి విడనాడాలని, సంస్థను ప్రయివేటుపరం చేయబోమని చెబుతూనే, మరోపక్క బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడం అమానుషమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెద్దపల్లి జిల్లాలో పర్యటించిన సమయంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి.. గనులను ప్రయివేటుపరం చేయబోమని పార్లమెంట్‌లో చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం సింగరేణిని ప్రయివేటుపరం చేయబోమంటూనే వేలంపాటలో పాల్గొనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.30వేల కోట్లు సింగరేణికి బకాయి పడి ఉందని వివరించారు. సింగరేణి పరిరక్షణ యాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోమాస ప్రకాష్, నాయకులు దుంపల రంజిత్ కుమార్, దూలం శ్రీనివాస్, గోమాస అశోక్, మీడివెల్లి రాజ్‌కుమార్, పాయిరాల రాములు, మహేష్, మోహన్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, కార్యదర్శి అంబాల శ్రీనివాస్, కోశాధికారి చంద్రశేఖర్, చీఫ్ ఆర్గనైజర్ వెంగళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మిడివెల్లి శ్రీనివాస్, సుధాకర్ పాల్గొన్నారు.

IDBI BANK
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
డి.నెం.46-22-11, కర్రి సూరి రెడ్డి ప్లాజా, దానవాయిపేట పార్క్‌రోడ్డు, రాజమండ్రి - 533103, ఆంధ్రప్రదేశ్. వెబ్‌సైట్: www.idbibank.in.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) ప్రకారం అమ్మకం ప్రకటన

వీరికి, ఋణగ్రహీత & హామీదారు చిరునామా : **1. శ్రీ గణేశుల రామాంజనేయులు,** తండ్రి : వెంకటరావు, డి.నెం.4-222/1, దొడ్డిపట్ల, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. **2. శ్రీ పెన్మెత్స సత్యనారాయణ రాజు,** తండ్రి : గోపాలరాజు, డి.నెం. 3-1, మెయిన్ రోడ్డు, లంకల కోడేరు, పాలకొల్లు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. **3. శ్రీ కుడక ప్రసాదరావు,** తండ్రి : బాబురావు, డి.నెం.3-132/2, ఇల్లపకుర్రు, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. **4. శ్రీ బండారు కనకారావు,** తండ్రి : వెంకన్న, డి.నెం.3-124, ఇల్లపకుర్రు, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. **5. శ్రీ నేదునూరి శ్రీనివాసరావు,** తండ్రి : సూర్యనారాయణ, డి.నెం. 4-158, దొడ్డిపట్ల, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. **6. శ్రీ తాడి వెంకటేశ్వరరావు,** తండ్రి : పెద వీరాస్వామి, డి.నెం. 1-21, బూరుగుపల్లి గ్రామం, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. **7. శ్రీ రావులపాటి భాస్కరరావు,** తండ్రి : రామచంద్రరావు, డి.నెం. 1-80, కాకరవాడ, ముదినేపల్లి మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. **8. శ్రీ లావేటి మురళి,** తండ్రి : వీరభద్రయ్య, డి.నెం. 3-187, భుజబలపట్నం, కైకలూరు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. **9. శ్రీ చినిమిల్లి రాజేష్ కుమార్,** తండ్రి : పుల్లారావు, డి.నెం. 6-9-15, జోస్యుల వారి వీధి, వార్డు నెం.11, నరసాపురం, పశ్చిమ గోదావరి జిల్లా. **10. శ్రీ శివనాగరాజు ముత్తిరెడ్డి,** తండ్రి : సత్యనారాయణ, డి.నెం. 3-46/2, సాయిబాబా వీధి, గుమ్ములూరు, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా. **11. శ్రీ అల్లూరి విజయ రామరాజు,** తండ్రి : సత్యనారాయణ, నెం.105, శాంతి అపార్ట్‌మెంట్, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. **12. శ్రీ కె వి సత్యనారాయణ,** తండ్రి : చినసత్యం, డి.నెం.3-144, ఇల్లపకుర్రు, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

విషయం : SARFAESI చట్టం, 2002 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం-534201 వద్ద ఆర్.నెం.188/3 మరియు 188/4 లోని ప్లాట్ నెం.బి-1, డి.నెం.3-14-7 దగ్గర 542.86 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22.3 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో "నందుల హోమ్స్" అను పేరు గల అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు నందు 600 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.బి-1 వద్ద గల శ్రీ అల్లూరి విజయరామరాజు గారి యొక్క స్థిర సెక్యూర్డు ఆస్తుల అమ్మకం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది యాక్ట్) ప్రకారము **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ (ఐడిబిఐ బ్యాంక్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 (ది రూల్స్) నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో మీరు సంబంధిత లోన్లకు చెల్లించవలసిన బకాయి **నవంబరు 30, 2015** నాటికి **రూ.6,88,03,082/-** (అక్షరాల ఆరు కోట్ల ఎనభై ఎనిమిది లక్షల మూడు వేల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) మరియు **మే 01, 2015** నాటి నుండి వర్తించు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **డిసెంబరు 11, 2015**న డిమాండ్ నోటీసు జారీ చేసినారు (ప్రతి రుణ ఖాతాపై దిగువ సూచించిన విధంగా).

వ. సం.	ఋణగ్రహీత పేరు	SARFAESI చట్టం లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది.	SARFAESI చట్టం లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీ చేసిన నోటీసులోని చెల్లించవలసిన బకాయి మొత్తం (రూ.)
1	గణేశుల రామాంజనేయులు	11-12-2015	68,83,214
2	పెన్మెత్స సత్యనారాయణ రాజు	11-12-2015	69,19,305
3	కుడక ప్రసాద్‌రావు	11-12-2015	68,64,631
4	బండారు కనకారావు	11-12-2015	68,86,078
5	నేదునూరి శ్రీనివాసరావు	11-12-2015	68,85,658
6	తాడి వెంకటేశ్వరరావు	11-12-2015	68,85,712
7	రావులపాటి భాస్కరరావు	11-12-2015	68,85,006
8	లావేటి మురళి	11-12-2015	68,64,734
9	చినిమిల్లి రాజేష్ కుమార్	11-12-2015	68,64,734
10	శివనాగరాజు ముత్తిరెడ్డి	11-12-2015	68,64,010
		మొత్తం	**6,88,03,082**

మీరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున అధీకృత అధికారి సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి రూలు 8(1) ప్రకారము **మార్చి 01, 2018**న స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **భౌతికంగా స్వాధీనత** తీసుకున్నారు. స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు దిగువ తెలుపబడినవి. దిగువ సంతకందారు రూల్స్ లోని రూల్ 8 (1) మరియు రూల్ 8 (2) ప్రకారం **సెప్టెంబరు 13, 2017**న స్వాధీనత నోటీసు జారీ చేసినారు. సదరు నోటీసును **సెప్టెంబరు 17, 2017**న **"సాక్షి" (తూర్పు గోదావరి ఎడిషన్) మరియు " ఇండియన్ ఎక్స్‌ప్రెస్" (తాడేపల్లిగూడెం ఎడిషన్)** దినపత్రికలలో ప్రచురించబడినది.

సెక్యూర్డు ఆస్తుల స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు డిమాండ్ చేసిన బకాయి చెల్లించుటలో విఫలమైనారు. దీని ప్రకారం, రూల్స్ లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) క్రింద మీకు ముందస్తు అమ్మకం ప్రకటన ఇవ్వబడినది, దిగువ తెలిపిన స్థిర/చర సెక్యూర్డ్ ఆస్తులను ఈ తేది నుండి 30 రోజుల తరువాత విక్రయించబడతాయి. రూల్స్ లోని రూల్ 8(5) & రూల్ 6(1)లో పేర్కొన్న ఈ క్రింది ఏదైనా పద్ధతుల ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

అయితే, **డిసెంబరు 11, 2015** నాటి సెక్షన్ 13(2) నోటీసులో డిమాండ్ చేసిన మొత్తం బకాయిలను తదుపరి వడ్డీ, ఛార్జీలు, కాస్ట్ మరియు ఖర్చులతో కలిపి చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనల ప్రకారం, ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు / బహిరంగ అమ్మకం నోటీసు ద్వారా లేదా కొటేషన్లు ఆహ్వానించడం ద్వారా లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం జరగడానికి ముందు చెల్లించవచ్చు మరియు ప్రశ్నార్థకమైన స్థిర/చర సెక్యూర్డు ఆస్తుల స్వాధీనాన్ని తిరిగి తీసుకోవచ్చు. ఈ నోటీసు రూల్స్ లోని రూల్ 3(3) ప్రకారం ప్రచురించబడినది.

స్థిరాస్తి వివరములు

"నందుల హోమ్స్" అను పేరుగల అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ 1వ అంతస్తులో 600 చ॥అ॥లు బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాతో సహా కలిపి) నెం.బి.1 గా గల ఫ్లాటు యావదాస్థినకు **హద్దులు : తూర్పు** : ఫ్లాటు నెం.బి1 మరియు బి-2ల ఉమ్మడి గోడ, **పడమర** : మున్సిపల్ రోడ్డు, **దక్షిణం** : ముస్తి వెంకట సుబ్బారావు గారికి చెందిన స్థలము, **ఉత్తరం** : అనపర్తి చలపతిరావు గారికి చెందిన స్థలము.
ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం వద్ద ఆర్.ఎస్.నెం.188/3 మరియు 188/4లలోని ప్లాటు నెం.బి-1, సమీప డి.నెం.3-14-7 లో 542.86 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 22.3 చ॥గ॥లు అవిభాజ్యపు వాటా శ్రీ అల్లూరి విజయరామరాజు గారి పేరున కలదు. **హద్దులు: ఉత్తరం** : అనపతి చలపతిరావు గారికి చెందిన స్థలము, **దక్షిణం** : ముస్తి వెంకట సుబ్బారావు గారికి చెందిన స్థలం, **తూర్పు** : నందుల అలివేలు మంగతాయారు గారి స్థలము & ఇతరులు, **పడమర** : మున్సిపల్ రోడ్డు.

అందలి గల ప్రస్తుత మరియు భవిష్యత్తు నందలి ఏర్పాటు చేసుకోబడు అన్ని మరియు విడిగా ఉన్న నిర్మాణాలతో సహా.,

స్థలం : రాజమండ్రి
తేది : 29-07-2024

సం/- అధీకృత అధికారి
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

IDBI BANK
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
డి.నెం.46-22-11, కర్రి సూరి రెడ్డి ప్లాజా, దానవాయిపేట పార్క్‌రోడ్డు, రాజమండ్రి - 533103, ఆంధ్రప్రదేశ్. వెబ్‌సైట్: www.idbibank.in.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) ప్రకారం అమ్మకం ప్రకటన

వీరికి, ఋణగ్రహీత & హామీదారు చిరునామా : **1. శ్రీ ఆర్ముగ స్వామి శివ బాల కమల్ రాజన్,** డి.నెం.18-10-12, మల్లెలవారి వీధి, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా. **2. శ్రీ వెంపాటి గోపాలకృష్ణ,** ఫ్లాట్ నెం.203, సప్తసాయి రెసిడెన్సీ, శ్రీనివాస నగర్, హైదరాబాద్. **3. శ్రీ మానేపల్లి నాగ వెంకట పవన్ కుమార్,** డి.నెం.9-1-19, కముజుపాలెం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా. **4. శ్రీ అడబాల లక్ష్మీ నారాయణ,** డి.నెం.2-64, గంధం వీధి, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా. **5. శ్రీ మానేపల్లి సూర్య మాణిక్యం,** తండ్రి : సుబ్బారావు, డి.నెం.18-9-101, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా. **6. శ్రీమతి మానేపల్లి వీరమాత అన్నపూర్ణ,** డి.నెం.9-1-19, కముజుపాలెం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా.

విషయం : SARFAESI చట్టం, 2002 ప్రకారం శ్రీ మానేపల్లి సూర్యమాణిక్యం (తనఖాదారు) గారి యొక్క స్థిర సెక్యూర్డు ఆస్తుల అమ్మకం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది యాక్ట్) ప్రకారము **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ (ఐడిబిఐ బ్యాంక్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 (ది రూల్స్) నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో మీరు సంబంధిత లోన్లకు చెల్లించవలసిన బకాయి **మే 31, 2015** నాటికి **రూ.6,49,21,326/-** (అక్షరాల ఆరు కోట్ల నలభై తొమ్మిది లక్షల ఇరవై ఒక్క వేల మూడు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) మరియు సెప్టెంబరు **01, 2014** నాటి నుండి వర్తించు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **జూన్ 26, 2015**న డిమాండ్ నోటీసు జారీ చేసినారు (ప్రతి రుణ ఖాతాపై దిగువ సూచించిన విధంగా).

వ. సం.	ఋణగ్రహీత పేరు	SARFAESI చట్టం లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది.	SARFAESI చట్టం లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీ చేసిన నోటీసులోని చెల్లించవలసిన బకాయి మొత్తం (రూ.)
1	ఆర్ముగ స్వామి శివ బాల కమల్ రాజన్	31-05-2015	1,09,79,420
2	వెంపాటి గోపాలకృష్ణ	31-05-2015	1,07,02,751
3	మానేపల్లి నాగ వెంకట పవన్ కుమార్	31-05-2015	1,02,50,678
4	అడబాల లక్ష్మీ నారాయణ	31-05-2015	1,07,02,751
5	మానేపల్లి వీరమాత అన్నపూర్ణ	31-05-2015	1,11,42,863
6	మానేపల్లి సూర్య మాణిక్యం	31-05-2015	1,11,42,863
		మొత్తం	**6,49,21,326**

మీరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున అధీకృత అధికారి సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి రూలు 8(1) ప్రకారము **మే 17, 2016**న స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **భౌతికంగా స్వాధీనత** తీసుకున్నారు. స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు దిగువ తెలుపబడినవి. దిగువ సంతకందారు రూల్స్ లోని రూల్ 8 (1) మరియు రూల్ 8 (2) ప్రకారం **మే 17, 2016**న స్వాధీనత నోటీసు జారీ చేసినారు. సదరు నోటీసును **22.05.2016**న **"సాక్షి" మరియు " ఇండియన్ ఎక్స్‌ప్రెస్"** దినపత్రికలలో ప్రచురించబడినది.

సెక్యూర్డు ఆస్తుల స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు డిమాండ్ చేసిన బకాయి చెల్లించుటలో విఫలమైనారు. దీని ప్రకారం, రూల్స్ లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) క్రింద మీకు ముందస్తు అమ్మకం ప్రకటన ఇవ్వబడినది, దిగువ తెలిపిన స్థిర/చర సెక్యూర్డ్ ఆస్తులను ఈ తేది నుండి 30 రోజుల తరువాత విక్రయించబడతాయి. రూల్స్ లోని రూల్ 8(5) & రూల్ 6(1)లో పేర్కొన్న ఈ క్రింది ఏదైనా పద్ధతుల ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

అయితే, **జూన్ 26, 2015** నాటి సెక్షన్ 13(2) నోటీసులో డిమాండ్ చేసిన మొత్తం బకాయిలను తదుపరి వడ్డీ, ఛార్జీలు, కాస్ట్ మరియు ఖర్చులతో కలిపి చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనల ప్రకారం, ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు / బహిరంగ అమ్మకం నోటీసు ద్వారా లేదా కొటేషన్లు ఆహ్వానించడం ద్వారా లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం జరగడానికి ముందు చెల్లించవచ్చు మరియు ప్రశ్నార్థకమైన స్థిర/చర సెక్యూర్డు ఆస్తుల స్వాధీనాన్ని తిరిగి తీసుకోవచ్చు. ఈ నోటీసు రూల్స్ లోని రూల్ 3(3) ప్రకారం ప్రచురించబడినది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు : (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1260/2004, తేది.11.03.2004 ప్రకారం శ్రీ మానేపల్లి సూర్య మాణిక్యం గారికి చెందినది): పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని, భీమవరం వద్ద డి.నెం.18-9-101గా గల 653.4 చ॥గ॥లు = 546.34 చ॥మీ॥లు = 0.13.1/2 సెంట్లు విస్తీర్ణం గల ఆర్‌సిసి రూఫ్ భవనం మరియు స్థలము ఈ దిగువ హద్దులలో **హద్దులు : తూర్పు** : శ్రీ కంచర్ల నాగ కృష్ణ ప్రసాద్ గుప్త గారికి చెందిన డి.నెం.18-9-90గా గల 68' ఇల్లు, **దక్షిణం** : శ్రీ మానేపల్లి సత్యనారాయణ మూర్తి గారికి చెందిన డి.నెం.18-9-102తో గల 92' ఇల్లు, **పడమర** : 68' ఉమ్మడి లేన్, **ఉత్తరం** : మానేపల్లి నాగేశ్వరరావు & కుమారులకు చెందిన 81' స్థలము.

అందలి అన్ని భవనములు మరియు నిర్మాణాలు మరియు భూమికి అతికించి లేదా శాశ్వతంగా బిగించబడి ఉన్న ఏదైనా ఉన్న అన్ని ప్లాంటు మరియు యంత్రములతో సహా.,

స్థలం : రాజమండ్రి
తేది : 29-07-2024

సం/- అధీకృత అధికారి
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

ప్రజావాణికి 455 దరఖాస్తులు

హైదరాబాద్ బ్యూరో : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 455 దరఖాస్తులు అందాయి. రెవెన్యూపరమైన సమస్యలకు సంబంధించి 94 , పౌరసరఫరాల శాఖకు సంబంధించి 77, విద్యుత్తు శాఖకు సంబంధించి 45, హౌసింగ్‌కు సంబంధించి 44 దరఖాస్తులు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 40, ఇతర శాఖలకు సంబంధించి 155 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

బిఆర్‌ఎస్ పెన్షన్ ఇవ్వలేదు : మంత్రి సీతక్క

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆసరా పెన్షన్‌కు సంబంధించి 2020 జులై నెలలో లబ్దిదారులకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. శాసనసభలో మంగళవారం ఆమె మాట్లాడుతూ.. దీనికి సంబంధించిన రికార్డులను సభలో ప్రవేశపెడతామని తెలిపారు. ఆగస్టు 5 నుంచి పల్లెల ప్రగతి కోసం గ్రామాల్లో మొదలు పెట్టనున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని ఆమె కోరారు.

యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ డే సందర్భంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోస్టర్‌ను సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఆ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కమిషనర్ కాంతి వెస్లీ, ప్రజ్వల ఫౌండేషన్ నిర్వహకులు సునీతా కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

ZAGGLE PREPAID OCEAN SERVICES LIMITED
(formerly known as Zaggle Prepaid Ocean Services Private Limited)
CIN: L65999TG2011PLC074795
Regd Office : 301, III Floor, CSR Estate, Plot No.8, Sector 1, HUDA Techno Enclave, Madhapur Main Road, Hyderabad Rangareddi Telangana 500081 India.
Ph. No: 040 23119049, Email id: accounts.hyd@zaggle.in, Website: www.zaggle.in

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

రూ.మిలియన్లలో

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేసినవి	స్టాండ్అలోన్: ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్: ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	2,522.06	2,733.71	1,184.79	7,755.98	2,522.06	2,733.71	1,184.79	7,755.98
2	కాలవ్యవధిలో నికర లాభం (పన్ను & మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	227.56	259.61	29.94	597.81	227.70	259.61	29.94	597.81
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంల తరువాత)	227.56	259.61	29.94	597.81	227.70	259.61	29.94	597.81
4	పన్ను తర్వాత కాలవ్యవధిలో నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంల తరువాత)	167.20	191.57	20.55	440.20	167.34	191.57	20.55	440.20
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	170.14	186.87	20.64	437.24	170.28	186.87	20.64	437.24
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/- చొప్పున)	122.49	122.49	92.22	122.49	122.49	122.49	92.22	122.49
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	5,631.33	-	-	-	5,631.33
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.1/- చొప్పున)								
	1. బేసిక్ :	1.37	1.57	0.24	4.06	1.37	1.57	0.24	4.06
	2. డైల్యూటెడ్ :	1.36	1.56	0.24	4.03	1.36	1.56	0.24	4.03

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్‌ఇ లిమిటెడ్ & ఎన్‌ఎస్‌ఇ లిమిటెడ్‌తో దాఖలు చేయబడిన 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క బిఎస్‌ఇ& బిఎస్‌ఇ లిమిటెడ్ నందు మరియు కంపెనీ వెబ్‌సైట్: www.zaggle.in నందు కూడాను అందుబాటులో ఉన్నాయి.
2) పై పేర్కొన్న స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల ఫలితాలు 30 జులై, 2024న నిర్వహించబడిన సమావేశంలో ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & సిఫారసు చేయబడినవి మరియు 30 జులై, 2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. చట్టబద్ధమైన ఆడిటర్లు జారీచేశారు.

Place : Hyderabad
Date : 30-07-2024

By Order of the Board
For Zaggle Prepaid Ocean Services Limited
Sd/-
Raj P Narayanam
Executive Chairman
DIN - 00410032

కదం తొక్కిన ఆశాలు

- వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం దిగ్బంధం
- దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం
- సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ హామీ

ఎన్‌హెచ్‌ఎమ్ కార్యాలయం ఎదుట బైఠాయించిన ఆశాలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఆశా కార్యకర్తలు మంగళవారం హైదరాబాద్‌లోని కోఠి వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ (ఎన్‌హెచ్‌ఎమ్)కార్యాలయాన్ని ముట్టడించారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆదిలాబాద్ నుంచి మొదలుకుని ఖమ్మం వరకు 33 జిల్లాల నుంచి దాదాపు 5 వేల మందికి పైగా తరలి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు ఆశాల ధర్నాతో కోఠి పరిసరాలు స్తంభించిపోయాయి. ఉదయం 11 గంటలకు మొదట 300 మందికి పైగా ఆశాలు దిల్‌సుఖ్‌నగర్ బస్టాప్ పక్కనున్న కమిషనర్ కార్యాలయం ప్రధాన గేటు నుంచి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు గేటును మూసేయడంతో అక్కడే కూర్చుని ధర్నా చేపట్టారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అప్రమత్తమైన పోలీసులు వారిని ఆరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొద్ది సేపటికి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి ఆధ్వర్యంలో రెండు వేల మందికి పైగా కార్యకర్తలు మెడికల్ కాలేజీ నుంచి ర్యాలీగా తరలి వచ్చారు. దాంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఖంగుతిన్న పోలీసులు అదనపు బలగాలను రప్పించి వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం చుట్టు పక్కల మోహరించారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు వివిధ జిల్లాల నుంచి వేలాదిగా ధర్నా స్థలికి తరలి వచ్చారు. ప్రధాన రహదారిపై కూర్చుండి తమ డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం రూ.18 వేలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలనీ, ఆశా కార్యకర్తల సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా 1 నుంచి 5వ తేదీ మధ్య జీతాలు చెల్లించాలని కోరారు. మధ్యాహ్నం 1.30గంటలకు పోలీసులు ధర్నా చేస్తున్న వారి వద్దకొచ్చి జయలక్ష్మితో పాటు10 మంది డెలిగేషన్‌ను లోనికి అనుమతించారు. కమిషనర్‌తో పాటు ఉన్నతాధికారులెవరూ అందుబాటులో లేకపోవడం, ఉన్న వారు సరిగా స్పందిచక పోవడంతో లోనికెళ్లిన ప్రతినిధి బృందం తిరిగి ప్రధాన గేటు వద్దకొచ్చి లోపలి వైపే కూర్చొని ఆందోళన కొనసాగించారు. ఈ క్రమంలో మధ్యాహ్నం 1.50 గంటలకు కొంతమంది గేటు పైకిఎక్కి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఒక్కసారిగా కార్యకర్తలు దూసుకొచ్చారు. కొద్ది సేపు పోలీసులకు ఆశాలకు మధ్య తోపులాట జరిగింది. గేటు తోసుకొని 1000 మందికి పైగా కమిషనర్ కార్యాలయం లోనికి వెళ్లారు. ఈ క్రమంలో అక్టోపస్ కార్యాలయం ముందున్న గేటును మూసేసిన పోలీసులు వారిని అక్కడే అడ్డుకున్నారు. ఈ లోపు ప్రధాన గేటు వద్దకు అదనపు బలగాలు చేరుకుని గేటు మూసేసారు. కమిషనర్ కార్యలయం లోపల గేటు వద్ద కొంత మంది, బయట గేటు వద్ద మరి కొంత మంది ఆందోళన కొనసాగించారు. దాంతో దిగొచ్చిన సర్కార్ కమిషనర్ కర్ణన్‌ను ధర్నా స్థలికి పంపించింది. ఆశాలతో చర్చించిన ఆయన పలు డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆశాలు తాత్కాలికంగా ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నీలాదేవి, కోశాధికారి పి.గంగమణి, ఆఫీస్ బేరర్స్ ఎం శ్రీలత, ఎం.కొండాలక్ష్మి, పద్మ, వరలక్ష్మి, సునీత, లత, కళావతి, రాష్ట్ర నాయకులు ఎం.మీనా, వెంకటమ్మ, సుశీల, సమ్మక్క, శ్రీవాణి, ఉపేంద్ర, సావిత్రి, ప్రవీణ, బుచ్చమ్మ, బాలమణి, సునీత, రేవతి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ హామీతో ధర్నా విరమణ : జయలక్ష్మి సిఐటియు

ఆశా వర్కర్ల డిమాండ్లను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ధర్నా స్థలికి వచ్చి హామీ ఇవ్వడంతో నిరసనను విరమించాం. రూ. 50 లక్షల ఇన్సూరెన్స్ కోసం బ్యాంక్‌లతో మాట్లాడి మూడు నెలల్లో జీవో జారీ చేస్తామని చెప్పారు. మట్టి ఖర్చుల కింద రూ. 50 వేల కోసం ఉత్తర్వులిస్తామనీ, ఆగస్ట్ లోగా ప్రింటెడ్ రిజిస్టర్ అందజేస్తామనీ, పల్స్ పోలియో డబ్బులు వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

మహిళల హామీలు అమలు చేయాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. కరీంనగర్ పట్టణంలో నిర్వహించిన ఐద్వా రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతుల ముగింపు అనంతరం ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ స్థాయి రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులకి ఆతిథ్యం ఇచ్చిన ఐద్వా కరీంనగర్ జిల్లా కమిటీకి అభినందనలు తెలిపారు. మహిళలను చైతన్య పరుస్తూ మహిళా సమస్యల పరిష్కారానికి అనేక కర్తవ్యాలను రూపొందించామని, కర్తవ్యాల అమలుకు ఐక్య పోరాటాలు కొనసాగిస్తామని చెప్పారు. మహిళలపై లైంగిక దాడులు, భ్రూణ హత్యలు, వరకట్న వేధింపులను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇక నుంచి కరీంనగర్ ముకుందలాల్ మిశ్రా భవన్‌లో మహిళా సమస్యలపై న్యాయ నిపుణులతో కౌన్సెలింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని, మహిళలకు అండగా ఐద్వా కరీంనగర్ జిల్లా కమిటీ పని చేస్తుందని తెలిపారు.

పోడు భూముల్లో అవకతవకలు సవరిస్తాం

- చట్ట ప్రకారమే నా తల్లిదండ్రులకు పోడు భూములు
- ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటాం : మంత్రి సీతక్క

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో అవకతవకలను సవరించిన పోడు సాగుదారుల సమస్యలు పరిష్కరిస్తామని పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. తన తల్లిదండ్రులు సాగు చేసుకుంటున్న పోడు భూములపై తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ, చట్ట ప్రకారమే వారు పోడు సాగుచేసుకుంటున్నారని తెలిపారు. మంగళవారం శాసనసభలో బిఆర్ఎస్ సభ్యులు కోవ లక్ష్మి... ప్రభుత్వ పద్దులపై మాట్లాడుతూ, తన నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయనీ ఏకరువు పెట్టారు. ఈ సందర్భంలో మంత్రి సీతక్క కల్పించుకుని, వెనుక బడిన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యమని స్పష్టంచేశారు. గిరిజన చట్టాలు, రిజర్వేషన్లు, కల్పించింది కూడా కాంగ్రెస్ పార్టీయేనని చెప్పారు. తాను కూడా ఎస్‌టి హాస్టల్‌లో చదువుకుని వచ్చానని గుర్తు చేశారు. అనర్హుల చేతుల్లో పోడు భూములున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ప్రాధాన్యం ఉంటుందని సీతక్క చెప్పారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటామని పునరుద్ఘాటించారు.

కోవలక్ష్మి మాట్లాడుతూ...మహిళాసాధికారితకు గత ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. తన నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న పనులు పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళలకు రూ.2500 స్కీం ఎప్పుడు అమలు చేస్తారని ఆమె ప్రశ్నించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. సాగుచేసే రైతులకు రైతుభరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కామారెడ్డి ఎమ్మెల్యే కె వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. విఆర్ఒ, విఆర్ఎ వ్యవస్థను నిర్వీర్యం చేయడం సబబుకాదని అన్నారు. రుణమాఫీని ఆయన ఆహ్వానించారు. నారాయణ పేట ఎమ్మెల్యే పర్నికారెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశ్శ్వనీ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. దేవాదుల కాల్వల మరమ్మతులు చేయాలన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

మాట్లాడుతూ... పంచాయతీరాజ్‌కు నిధుల కేటాయంపులో ప్రాధాన్యమివ్వాలన్నారు. నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే సామాజిక అభివృద్ధి సాధ్యమన్నారు. తన నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

ట్రాఫిక్, కాలుష్య సమస్యలను పరిష్కరించండి

- ఎంఎంటిఎస్ లోకల్ రైళ్లను, మెట్రో బోగీలను పెంచండి : సిపిఎం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజా రవాణాను రెట్టింపు చేయడంతోపాటు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, కాలుష్య సమస్యను పరిష్కరించాలని సిపిఎం నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. నగరంలో ప్రజా రవాణా అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం చేపట్టబోయే కార్యక్రమాలపై మంగళవారం హైదరాబాద్ గోల్కొండ చౌరస్తా వద్ద గల సిపిఎం నగర కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ అదే స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం వెనుకంజలో ఉందన్నారు. ప్రజలు నిత్యం ట్రాఫిక్, కాలుష్య సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. రోడ్ల వెడల్పు, ఫ్లైఓవర్లు నిర్మించినప్పటికీ ట్రాఫిక్ సమస్య పెరుగుతుంది తప్ప తగ్గడం లేదన్నారు. ప్రజా రవాణా వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఏటా ప్రయివేటు వాహనాలు లక్షల సంఖ్య పెరుగుతోందని, ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకుపోవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం మెట్రో రైలు మూడు బోగీలతో నడుస్తున్నాయని.. ఆరు బోగీలకు పెంచాలని కోరారు. అలాగే, ఎంఎంటీఎస్ రైళ్లను ప్రభుత్వాలు ప్రజలకు దూరం చేస్తున్నాయని తెలిపారు. నగరంలో ప్రజా రవాణా అభివృద్ధి కోసం, బస్సులు, రైళ్ల పెంపుదల కోసం ఆగస్టు నెలలో సిపిఎం ప్రజాందోళన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. సంతకాల సేకరణతో పాటు ప్రతి ఒక్కరూ ఇతర రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఫార్మా సిటీ భూములు తిరిగిచ్చేస్తారా?

- రూ. 16 వేల కోట్లు సరిపోయే మూసీ బ్యూటీఫికేషన్‌కు రూ.లక్షా 50 వేల కోట్లు ఎందుకు?
- హైదరాబాద్‌లో ఎస్ఆర్‌డిపి ప్రాజెక్ట్‌ల పనులను కొనసాగించాలి
- శాసన సభలో పద్దులపై చర్చలో కెటిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్‌లో ఫార్మా సిటీని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తే ఈ ప్రభుత్వం దాన్ని ముందుకు కొనసాగించటం లేదని కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మా సిటీ కోసం ముచ్చర్ల సహా పలు గ్రామాల్లో దాదాపు 12 వేల ఎకరాల భూమిని ఇదివరకే సేకరించినట్టు తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను రద్దు చేసినట్టు పలుమార్లు ప్రకటించిందని గుర్తు చేశారు. మరి ప్రాజెక్ట్‌ను రద్దు చేస్తే రైతులకు వారి భూములను ఎప్పుడు తిరిగి ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ నేతలు కోదండరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, సిఎం రేవంత్ రెడ్డి ఫార్మా సిటీ భూములు తిరిగి రైతులకు ఇచ్చేస్తామని ప్రకటించారని కెటిఆర్ గుర్తు చేశారు. ఒక వేళ ఫార్మాసిటీని రద్దు చేస్తే రైతులకు భూములు ఎప్పుడు తిరిగి ఇస్తారో చెప్పాలని శాసనసభలో పద్దులపై జరిగిన చర్చలో కెటిఆర్ ప్రశ్నించారు.

అదే విధంగా మూసీ బ్యూటీఫికేషన్‌కు సంబంధించి ఖర్చు భారీగా పెంచడంపై కెటిఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ బ్యూటీఫికేషన్‌లో కీలకమైన సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులను వందశాతం తమ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. మూసీ బ్యూటీఫికేషన్‌కు రూ.16 వేల కోట్లతో తమ ప్రభుత్వమే డిజైన్‌లు కూడా పూర్తి చేసిందని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వం మూసీ బ్యూటీఫికేషన్ కోసం ఒకసారి రూ. 50 వేల కోట్లు అనీ, మరోసారి రూ.75 వేల కోట్లు అనీ, ఇంకోసారి రూ.ఒక లక్షా 50 వేల కోట్ల రూపాయలని చెబుతున్నదని విమర్శించారు.. కేవలం రూ.16 వేల కోట్లతో ఈస్ట్, వెస్ట్ ఎక్స్‌ప్రెస్ హైవేతో పాటు మూసీ బ్యూటీఫికేషన్ పూర్తి చేసేందుకు తాము అన్ని సిద్ధం చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఖర్చు రూ. లక్షా 50 వేల కోట్లకు ఎందుకు పెరిగిందో ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి డీపీఆర్ ఉంటే ప్రజల ముందు పెట్టాలని కోరారు.

హైదరాబాద్‌లో ఎస్ఆర్‌డిపి, ఎస్ఎన్‌డిపి ప్రాజెక్టుల్లో భాగంగా పనులు పూర్తిగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎనిమిది నెలలుగా ఫ్లై ఓవర్లు, బ్రిడ్జిల నిర్మాణం ఆపేశారని తెలిపారు. బిల్లులు చెల్లించకపోవటం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని వెంటనే బిల్లులు చెల్లించి పనులు పూర్తి చేయాలని కెటిఆర్ ప్రభుత్వాన్ని కోరారు. ఎలివేటెడ్ కారిడర్లు కూడా పూర్తి చేస్తామని ఘనంగా ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందనీ, కానీ హెచ్ఎం డిఎకు ఈ బడ్జెట్‌లో కేవలం రూ. 700 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. రూ.ఐదు వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టులు ఎలా పూర్తి చేస్తారో ప్రజలకు చెప్పాలని శాసన సభలో మంత్రి కెటిఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

కరువు భత్యం బకాయిలు విడుదల చేయాలి

- ఇహెచ్ఎస్ స్కీమ్ ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స అందించాలి
- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి
- పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : చిన్నారెడ్డి
- పక్షం రోజుల్లో పరిష్కారం : ప్రొ.కోదండరామ్
- ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో పెన్షనర్ల మౌనదీక్ష

దీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పెన్షనర్లకు కరువు భత్యం బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఈహెచ్ఎస్ స్కీమ్ ద్వారా అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో పెన్షనర్లకు నగదు రహిత చికిత్స వర్తింప జేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద మౌన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ప్రొఫెసర్ కోదండరామ్ హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. పెన్షనర్లకు బకాయి ఉన్న నాలుగు కారుణ్య భత్యాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈహెచ్ఎస్ స్కీంను యూనివర్సిటీ రిటైర్డ్ కాలేజీ టీచర్స్, జీహెచ్ఎంసీ, ఎయిడెడ్ పాఠశాలల సిబ్బందికి, మార్కెటింగ్ శాఖల పెన్షనర్లకు కూడా వర్తింపచేయాలని కోరారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు మూడు నెలల్లో చెల్లించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఐఆర్ ఐదు శాతాన్ని కనీసం 20 శాతానికి పెంచాలని, పిఆర్‌సి రిపోర్టును వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని కోరారు. ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రభుత్వ పెన్షనర్లకు ప్రభుత్వం ఇన్సెంటివ్ ఇచ్చి గుర్తింపు ఇస్తుందని తెలిపారు. తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల ఫ్రెండ్లీ ప్రభుత్వమని అన్నారు. కొన్ని అత్యవసర సమస్యల వల్ల పెన్షనర్ల ఇబ్బందులు పరిష్కరించడం ఆలస్యమైందని చెప్పారు. పక్షం రోజుల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉందని తెలిపారు. పెన్షనర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, వాటి పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి, సమైక్య కార్పొరేషన్ జాతీయ చైర్మన్ కృష్ణమోహన్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు జంగయ్య, డా.సదయ్య, సోమయ్య, అశోక్ కుమార్, నాగిరెడ్డి, డా.జి.నిర్మల, జెఎసి నాయకులు శుభాకర్‌రావు, కృష్ణమూర్తి, రాజేంద్రబాబు, భరత్ రెడ్డి, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

శివ శంకరిని సత్కరిస్తున్న సిఎం రేవంత్

సినారె జ్ఞాపకాలు భవిష్యత్ తరాలకు అందిస్తాం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి కల్చరల్

తెలుగు జాతి కీర్తిని జాతీయస్థాయిలో నిలిపిన సినారె జ్ఞాపకాలు రాబోయే తరాలకు స్ఫూర్తి ఇచ్చే విధంగా పదిలపరచి అందిస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. సహచర మంత్రులతో చర్చించి సినారె కాంస్య విగ్రహ ప్రతిష్ఠ తో పాటు ఒక విద్యాసంస్థకు అయన పేరు పెట్టే ఆలోచన చేస్తామని అయన ప్రకటించారు. గత ప్రభుత్వం చేసిన హామీలు నెరవేర్చేందుకు ఈ ప్రభుత్వం ముందుకు వస్తుందని ఆయన తెలిపారు. రవీంద్ర భారతి ప్రధాన వేదికపై సుశీల నారాయణ రెడ్డి ట్రస్ట్ నిర్వహణలో విఖ్యాత కవి డాక్టర్ సి నారాయణ రెడ్డి 93వ జయంతి ఉత్సవం జరిగింది. ఈ సందర్భంలో విశ్వంభర సినారె జాతీయ సాహిత్య పురస్కారం ను ప్రఖ్యాత తమిళ రచయిత్రి శివ శంకరికి ట్రస్ట్ పక్షాన ఐదు లక్షల నగదు జ్ఞాపిక ప్రశంసాపత్రంతో ముఖ్య అతిథిగా పాల్గొన్న రేవంత్ రెడ్డి బహుకరించి మాట్లాడారు. నేటి వ్యాపార యుగంలో కళలు సాహిత్యం పట్ల ఆసక్తి తగ్గుతోందని అన్నారు ప్రభుత్వం తప్పని సరిగా సంస్కృతి పెంపొందించే కార్యక్రమాలు ఎంకరేజ్ చేస్తుందన్నారు. సినారె ప్రసంగాలు గ్రంథ రూపంలో వెలువరిస్తే ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు అంతకు ముందు నటుడు మురళీ మోహన్ చేసిన విజ్ఞప్తినీ ప్రస్తావిస్తూ నంది అవార్డు స్థానంలో తెలంగాణ ఐకాన్‌గా నిలిచిన గద్దర్ పేరున సినీ టివీ అవార్డ్స్ ఇవ్వటానికి సిద్ధంగా వున్నామని కానీ చిత్ర పరిశ్రమకు చెందిన వారు ఎవ్వరూ దీనిపై ముందుకు రాలేదని చెప్పారు. సినారె రాసిన సమన్వయం కవితా సంపుటి నీ ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. పురస్కార గ్రహీత శివ శంకరి ధన్యవాదాలు తెలుపుతూ సినారె సహిత్యం ఒక ప్రాంతానికి పరిమితం కాలేదని, మానవీయత అయన అక్షరం అన్నారు. రచయిత కాలువలాగా నిచ్చలంగా ఉండరాదని నది లాగా ప్రవాహ సిద్ధంగా వుండాలని అది సినారె కవితా లక్షణం అన్నారు. వేదికపై శాసన సభ్యులు నరేంద్ర రెడ్డి, గాదే శ్రీనివాస్, కెఐ వరప్రసాద్ రెడ్డి, నటుడు మురళి మోహన్, సినరే మనవడు లయ చరణ్ రెడ్డి, మనవరాలు మనస్విని రెడ్డి, ముని మనువరాలు వరెన్య పాల్గొన్నారు.

రైతుల గురించి బిఆర్ఎస్ మాట్లాడటం హాస్యాస్పదం : ఎమ్మెల్యే రాగమయి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రైతు రుణమాఫీతో సహా ఎన్నికల హామీలను అమలు చేయడంతో కాంగ్రెస్ పార్టీ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో భాగస్వామ్యమైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం శాసనసభలో వ్యవసాయ శాఖ పద్దులపై డాక్టర్ రాగమయి మాట్లాడారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.75 వేల కోట్లు కేటాయించడం దేశంలోనే తొలిసారని చెప్పారు. కౌలు రైతులు అసలు రైతులే కాదని అసెంబ్లీ సాక్షిగా గత సిఎం కెసిఆర్ వారిని అవమానించారనీ, ఇప్పుడు వారే రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. బిఆర్ఎస్ పాలనలో 6473 మంది రైతులు రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు.రైతులు తమ ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు సత్తుపల్లి నియోజకవర్గంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. సేంద్రీయ వ్యవసాయం దిశగా రైతులను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులప రైతులకు శిక్షణ ఇవ్వాలనీ, రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు. సత్తుపల్లి ఓపెన్‌కాస్ట్ బ్లాసింగ్ వల్ల కిష్టారం,వెంగళరావు నగర్, ఎన్‌టిఆర్ నగర్ కాలనీల్లో ఇళ్లు ధ్వంసమయ్యాయనీ, బాధితులకు సింగరేణి సంస్థ మరోచోట ఇళ్లు నిర్మించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. కల్లూరు సమీపంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న కస్టోడియన్ భూములకు పట్టాలివ్వాలని డాక్టర్ రాగమయి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సభకు కొత్తోణ్ని.. జర మాట్లాడనీయండి

- బిఆర్ఎస్ సభ్యులు అనిల్ జాదవ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'సభకు కొత్తోణ్ని. జర మాట్లాడనీయండి' అంటూ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్పీకర్‌ను వేడుకున్నారు. ఆయన ప్రసంగం మొదలు పెట్టగానే బిఆర్ఎస్ సభ్యులు కె తారకరామారావు దగ్గరకెళ్లి పక్కనే కూర్చున్నారు. మాట్లాడడం పూర్తవ్వగానే 'బాగా మాట్లాడావు' అంటూ వెన్నుతట్టి ప్రోత్సహించారు. ఎస్‌సి, ఎస్‌టిల కోసం తమ ప్రభుత్వం ఎంతో చేసిందన్నారు. బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని, డిగ్రీకాలేజీ, ఫైర్‌స్టేషన్లను ఏర్పాటు చేయాలని విన్నవించారు. తన నియోజకవర్గంలో ఏర్పడ్డ మూడు కొత్త మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. తన నియోజకవర్గంలోని పలు సమస్యలను ఎత్తిచూపారు. తెల్లరేషన్‌కార్డులను ఇవ్వాలని కోరారు. అంతా బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, కొత్త ప్రభుత్వం ఇంత వరకూ ఏమీ చేయలేదన్నారు. చివరకు మంత్రి సీతక్క తండ్రికి పోడుపట్టాలను ఇచ్చింది కూడా బిఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు.

వచ్చే బడ్జెట్ సమావేశాలు 20 రోజులు పెట్టండి

ప్రభుత్వానికి కెటిఆర్ సూచన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వచ్చే బడ్జెట్ సెషన్‌ను 20 రోజులు నిర్వహించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రభుత్వానికి సూచించారు. మంగళవారం సభ ప్రారంభం కాగానే స్పీకర్ అనుమతితో కెటిఆర్ ప్రభుత్వానికి ఈ సూచన చేశారు. బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా సోమవారం అసెంబ్లీ సెషన్ సుదీర్ఘంగా సాగింది. 19 పద్దులను ఒకే రోజు పెట్టి చర్చ జరిపి అప్రూవ్ చేసుకునేందుకు మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల వరకు సభను నిర్వహించారు. ఐతే వచ్చేసారి మాత్రం ఇలా ఒకే రోజు ఎక్కువ పద్దులు పెట్టకుండా సభ నిర్వహించేలా ప్లాన్ చేయాలని కెటిఆర్ కోరారు. ఈ సారి కొత్తగా 57 మంది ఎమ్మెల్యేలుగా సభలో అడుగుపెట్టారు. వారందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలంటే సమావేశాలను ఎక్కువ రోజులు నిర్వహించాలన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో రోజుకు రెండు, మూడు పద్దులనే పెడితే సభ్యులకు, అదే విధంగా సమాధానం ఇచ్చేందుకు మంత్రులకు కావాల్సినంత సమయం ఉంటుందని సూచించారు. వచ్చే బడ్జెట్ సెషన్‌ను 20 రోజులు నిర్వహించేందుకు తమ వైపు నుంచి పూర్తి మద్దతు ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబుకు కెటిఆర్ తెలిపారు.

గంధంగూడలో బుల్లెట్ కలకలం

- మహిళ కాలులోకి దూసుకొచ్చిన బుల్లెట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గంధంగూడలో బుల్లెట్ కాల్పులు కలకలం సృష్టించాయి. ఆర్మీ జవాన్లు ఫైరింగ్ చేస్తుండగా.. మిస్ ఫైర్ కావడంతో ఓ మహిళ కాలులోకి బుల్లెట్ దూసుకొచ్చింది. దాంతో మహిళా తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. నార్సింగ్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గంధంగూడ, బైరాగిగూడ పక్కన ఆర్మీ ఫైరింగ్ రేంజ్ ఉంది. మంగళవారం జవాన్లు ఫైరింగ్ చేస్తుండగా మిస్ ఫైర్ కావడంతో బుల్లెట్ గంధంగూడలోని ఓ ఇంట్లోని మహిళ కాలులోకి దూసుకొచ్చింది. దాంతో మహిళా అక్కడిక్కడే కుప్పకూలిపోయింది. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే నార్సింగ్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలిని ఆస్పత్రికి తరలించారు. మిస్ ఫైర్ కావడమే ఘటనకు కారణమని పోలీసులు గుర్తించారు.